మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 210 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## ఢిల్లీకి బయలుదేరిన సీఎం రేవంత్

హైదరాబాద్, (ప్రజా మంటలు):
రెండు రోజుల పాటు పర్యటన నిమిత్తం సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లారు. నేడు మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంలతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమావేశానికి హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఇటీవలి వరద నష్టంపై మరోసారి వినతిపత్రం అందిచనున్నారు. అనంతరం అధిష్టాన పెద్దలను కలవనున్నారు. మంత్రి వర్గ విస్తరణపై,నామినేట్ పదవులపై చర్చించే అవకాశముంది.



# ఇచ్చిన హామీని నిలుపుకున్నాం

పదేళ్ల నిర్మాణాలపై చర్చలకు సిద్ధమా!
- కాళేశ్వరంకు డీపీఆర్ ఉందా?
- బీఆర్ఎస్‌కు రేవంత్‌రెడ్డి సవాల్
-ఆ స్థాయిలో నదిని ప్రక్షాళన చేస్తాం
- నదీ పరీవాహక ప్రజలు దశాబ్దాలుగా మురికిలోనే ఉండాలా!
- ప్రాజెక్టు పూర్తి చేసి దేశానికే ఆదర్శంగా నిలబెడతాం
- తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి
- వందేళ్ల అనుభవం ఒకవైపు.. పదేళ్ల దుర్మార్గం మరోవైపు
- 'కొలువుల పండుగ' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, (ప్రజా మంటలు):
గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీని సంవత్సరాల కొద్దీ సాగదీసిందని, నోటిఫికేషన్ల దశలోనే కొన్నేళ్ల పాటు ఉంచారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ శిల్పకళా వేదికలో ఏర్పాటు చేసిన 'కొలువుల పండుగ' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 1,635 మందికి నియామక పత్రాలు అందజేశారు. వివిధశాఖల్లో ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "ఇంజనీర్ల కృషి గొప్పతనం ఈ సమాజానికి చాలా అవసరం. 360 కి.మీ రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్స్ మీ చేతుల మీదుగా నిర్మాణం కాబోతున్నాయి. ఎయిర్‌పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీ, ఫార్మాసిటీ నిర్మాణం కాబోతున్నాయి. 55 కి.మీ మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలబెడతాం.మార్పు రావాలి, కాంగ్రెస్ గెలవాలన్న ఆలోచనతో ఆనాడు నేను చేపట్టిన 'విద్యార్థి నిరుద్యోగ జంగ్ సైరన్'కు మీరంతా మద్దతిచ్చారు. కేసీఆర్, ఆయన కుటుంబంలోని వారి ఉద్యోగాలు పోతేనే పేదలకు ఉద్యోగాలు వస్తాయని ఆనాడు చెప్పాను. నేను చెప్పినట్టే కేసీఆర్ ఉద్యోగం పోయింది.. ఇప్పుడు పేదలకు ఉద్యోగాలు వస్తున్నాయి. కొన్ని సంవత్సరాల నుంచి నియామకాలు జరగక, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక, లక్షలాది మంది నిరుద్యోగ యువకులు నిరాశచెందారు. మా మంత్రి వర్గం ఆలోచన చేసి సంవత్సరాల కొద్దీ వాయిదా పడుతున్న ప్రభుత్వ ఉద్యోగాలకు పరిష్కారం చూపించింది. 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చి వారి తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం చూసే విధంగా చేశాం. ఈనెల 9న సాయంత్రం 4గంటలకు ఎల్బీస్టేడియంలో 11,063 టీచర్ల ఉద్యోగ నియామక పత్రాలు అందించబోతున్నాం. వందేళ్ల అనుభవం ఒకవైపు ఉంటే.. పదేళ్ల దుర్మార్గం ఒకవైపు ఉంది. విశ్వాసంతో ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అందరం నిలబెట్టుకుందాం. తెలంగాణ ఉద్యమం అనే ముసుగు వల్ల కేసీఆర్ ఎన్నో ఏళ్లు గౌరవం పొందారు. మొన్నటి వరకు ఆయన పొందిన గౌరవం తెలంగాణ ఉద్యమం ఘనతే తప్ప ఆయన గొప్పతనం కాదు" అని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

మిగతా 4లో..

# అబద్ధపు ప్రచారం ఆపండి

- ప్రధాని మోడీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైర్
- రుణమాఫీపై మా వాగ్దానాన్ని నెరవేర్చామంటూ ప్రధానికి లేఖ

హైదరాబాద్, (ప్రజా మంటలు):
రుణమాఫీ వాగ్దానంతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ దానిని నెరవేర్చలేదని... రైతులు రుణమాఫీకి ఎదురుచూస్తున్నారంటూ మహారాష్ట్ర ఎన్నికల సభలో విమర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో తాము రుణమాఫీని తమ ప్రభుత్వం ఏ విధంగా చేసిందో లేఖ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి తెలియజేశారు. మోదీ వ్యాఖ్యలపై సీఎం స్పందిస్తూ" తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణమాఫీ వాగ్దానాన్ని నెరవేర్చింది.క్షేత్ర స్థాయి పరిస్థితులను భిన్నంగా వచ్చిన మీ (ప్రధానమంత్రి) ప్రకటన వేదనకు, ఆశ్చర్యాన్నికి గురి చేసింది.తెలంగాణలో రూ.2 లక్షల వరకు రైతులకు ఉన్న రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేసింది.తొలుత 2024, జులై 18న రూ.లక్ష వరకు రుణాలున్న 11,34,412 మంది రైతుల ఖాతాలకు రూ.6,034.97 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది.తర్వాత జులై 30వ తేదీన 6,40,823 మంది రైతుల రుణ ఖాతాలకు రూ.6,190.01 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది.ఆగస్టు 15వ తేదీన 4,46,832 మంది రైతుల రుణ ఖాతాలకు రూ.5,644.24 కోట్లను తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసింది.మొత్తం 22,22,067 మంది రైతులకు చెందిన రుణ ఖాతాలకు రూ.17,869.22 కోట్లు బదిలీ చేసింది.27 రోజుల వ్యవధిలోనే 22,22,067 మంది రైతులను రుణవిముక్తులను చేశాం.రైతులపై రుణ భారం లేకుండా చూడడంతో పాటు రాష్ట్ర వ్యవసాయ ఉత్పాదకతలో పెంచడంలో వారిని బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనేందుకు రుణమాఫీనే నిదర్శనం.రుణమాఫీ రైతులను బలోపేతం చేయడమే కాదు వారిలో నైతిక స్థైర్యాన్ని నింపుతుందని మేం గట్టిగా విశ్వసిస్తున్నాం.రూ.2 లక్షలకుపైగా రుణాలు ఉన్న వారికి రుణమాఫీ వర్తింపజేస్తాం.రూ.2 లక్షలకుపైగా ఉన్న మొత్తాన్ని రైతులు చెల్లిస్తే రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలను మేం మాఫీ చేస్తాం.రుణమాఫీ కోసమే మా ప్రభుత్వం ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లు కేటాయించింది.అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరగాలనే ఉద్దేశంతో రూ.31 వేల కోట్ల వరకు వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నాం.తెలంగాణ రైతులకు మద్దతు నిలవాలని మీకు మీకు విజ్ఞప్తి చేస్తున్నాం.రాష్ట్రంలో సాగు రంగంపై ఆధారపడిన వారు మోస్తున్న ఆర్థిక భారాన్ని ఉపశమనం కలిగించేందుకు సహకరించండ.రైతుల ఆత్మస్థైరాన్ని తగ్గించే బదులు మనం కలిసి వారిలో ఆత్మస్థైరం పెంపొందించేందుకు ప్రయత్నిద్దాం.రైతుల రుణమాఫీకి చెందిన పూర్తి వివరాలను తెలంగాణ అధికారిక వెబ్‌సైటల్‌లో పూర్తి పారదర్శకతతో ఉంచాం.రుణమాఫీ ద్వారా మా అంకిత భావాన్ని చాటుకున్నాం.వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చేలా ఇతర రాష్ట్రాలకు ఉదాహరణగా రుణమాఫీ నిలుస్తుంది.తెలంగాణలో రైతు సంక్షేమానికి మీ పూర్తి సహకారాన్ని కోరుతున్నాం....

## పొలిట్రిక్స్

అప్పుతో పప్పు కూడు
అభివృద్ధి అనుకుంటే,
అంతకంటే అజ్ఞానం
సిగ్గుచేటు చెప్పుకుంటే!

పొదుపుతో సంక్షేమం
వస్తుందోయ్ పద్ధతిగా ,
ఆదాయం పెంచు మార్గం
వెతకాలోయ్ ఆ దిశగా !

- న్యాలకంటి నారాయణ
9346200066

# మతాల మధ్య మంటపెడుతున్నారు

- భాజపా ఉద్దేశపూర్వకంగా ఉద్రిక్తతలు సృష్టిస్తోంది
- రాహుల్ మండిపాటు
- మీ ఉపసాన్యాసాలు వైఫల్యాలను సరిచేయలేవు
- మోదీపై ఖర్గే విమర్శలు

పనాజీ (ప్రజా మంటలు): మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భాజపా ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పించారు. "గోవాలో భాజపా ఉద్దేశపూర్వకంగా మతపరమైన ఉద్రిక్తతలు సృష్టిస్తోంది. అక్కడ సామరస్యం దెబ్బతింటోంది. దీనికి కారణం కాషాయ పార్టీనే. గోవాలో భాజపా వ్యూహమేంటో స్పష్టమవుతోంది. పర్యావరణ నిబంధలను ఉల్లంఘిస్తోంది. అక్కడి ప్రాంతాలను దోచుకుంటోంది. ప్రజలను విభజించేందుకు ప్రయత్నిస్తోంది. ఇది గోవా సామాజిక వారసత్వంపై దాడి చేయడమే అవుతుంది" అన్నారు.

మీ ఉపసాన్యాసాలు వైఫల్యాలను సరిచేయలేవు:ఖర్గే
దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు.ప్రధాని ఎప్పుడూ పాత ప్రసంగాలే చేస్తున్నారని.. మళ్లీ మళ్లీ వాటినే పునరావృతం చేసినా దేశ ఆర్థిక వ్యవస్థలో భాజపా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరన్నారు. మేకిన్ ఇండియా విఫలమైందన్న ఖర్గే.. ప్రజలపై గృహ రుణాల భారం, ధరల పెరుగుదల, తయారీ రంగంలోని సమస్యలను లేవనెత్తారు."మోదీ ఆర్థిక నిర్ణయాలు దేశ ఆర్థిక వ్యవస్థకు శాపంగా మారాయి. మోదీజీ.. మీరు పాత ప్రసంగాలనే పునరావృతం చేయడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థలో భాజపా ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చలేరు. 2013-14 నుంచి నేటి వరకు గృహ



సంబంధిత ఖర్చులు 241 శాతం పెరిగాయి. జీడీపీలో గృహ రుణం ఎన్నడూ లేని విధంగా పెరిగింది. కొవిడ్ సమయం నుంచి ప్రజలకు


## ఇక గోవాకు రెగ్యులర్ సర్వీసులు

- సికింద్రాబాద్ నుండి కొత్త రైలు అందుబాటులోకి
- ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, (ప్రజా మంటలు):
నగరం నుంచి గోవాకు వెళ్లే పర్యాటకులకు కొత్త రైలు అందుబాటులోకి వచ్చింది. ఈ రైలును కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జెండా ఊపి ప్రారంభించారు.రెగ్యులర్ సర్వీసులు సికింద్రాబాద్ నుంచి ఈ నెల 9న, వాస్కోడగామా నుంచి 10న ప్రారంభమవుతాయి. సికింద్రాబాద్-వాస్కోడగామా (17039) రైలు ప్రతి బుధ, శుక్రవారాల్లో.. వాస్కోడగామా-సికింద్రాబాద్ (17040) రైలు ప్రతి గురు, శనివారాల్లో బయల్దేరుతాయి. ప్రస్తుతం సికింద్రాబాద్-వాస్కోడగామా మధ్య రెగ్యులర్ సర్వీసు (17603) ఉంది.



## ప్రజా నాడి




# అన్నదాతల ఆత్మహత్యలు కనబడడంలేదా!

- వందలాది రైతులు చనిపోతున్నా సీఎం పట్టింపు లేదా!
- కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్, (ప్రజా మంటలు):
రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణమని విమర్శించారు. హైదరాబాద్: రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణమని విమర్శించారు. పొలం ఉన్న రైతులనూ పొట్టుబెట్టుకుంటున్నరు, కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారని దుయ్యబట్టారు. రైతుకు రక్షణ వలయంగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం చోటుచేసుకున్నది చెప్పారు.వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా ముఖ్యమంత్రికి చలనం లేదని, ప్రభుత్వానికి బాధ్యత లేదని ఫైరయ్యారు. దసరా పండుగ వేళ వ్యవసాయాన్ని దండుగలా మార్చిన సీఎం రేవంత్ కు రైతన్నల చేతిలో దండన తప్పదని హెచ్చరించారు. అన్నదాతలు ఆత్మస్థయిర్యం కోల్పోవద్దని కోరారు. ముంచే రోజులు తొందర్లోనే పోతాయని, మంచి రోజులు మళ్లీ వస్తాయంటూ ట్వీట్ చేశారు."పొలం ఉన్న రైతులనూ పొట్టుబెట్టుకుంటున్నారు. కౌలు తీసుకున్న కర్షకులనూ కబళిస్తున్నారు. ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు బలికావడానికి ముమ్మాటికీ రైతు వ్యతిరేక రేవంత్ సర్కారే కారణం. ఓవైపు సాగునీటి సంక్షోభం. మరోవైపు రుణమాఫీ ద్రోహం. ఇంకోవైపు రైతుభరోసా మోసం. కౌలు రైతులకూ అందని సాయం. రైతుకు రక్షణ వలయంగా ఉన్న పథకాలను ఒక్కొక్కటిగా ఎగ్గొట్టడంతోనే వ్యవసాయంలో ఈ విలయం. వందలాది రైతులు పిట్టల్లా రాలిపోతున్నా చలనం లేదు. ముఖ్యమంత్రికి సోయి లేదు.. ప్రభుత్వానికి బాధ్యత లేదు. దసరా పండుగ వేళ వ్యవసాయాన్ని దండుగలా మార్చిన.. సీఎం రేవంత్ కు రైతన్నల చేతిలో దండన తప్పదు. అన్నదాతలారా ఆత్మస్థయిర్యం కోల్పోకండి. ముంచే రోజులు పోతాయ్.. మళ్లీ మంచిరోజులొస్తాయ్."



## అట్టడుగువర్గాలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం

- మహారాష్ట్రలో ప్రధాని మోదీ విమర్శ

నాగ్‌పూర్ (ప్రజా మంటలు):
కాంగ్రెస్ పార్టీ బంజారాలతో పాటు అట్టడుగు వర్గాలను, రైతులను నిర్లక్ష్యం చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. మహారాష్ట్రలోని విదర్భలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ బంజారాలతో పాటు అట్టడుగు వర్గాలను, రైతులను నిర్లక్ష్యం చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. మహారాష్ట్రలోని విదర్భలో శనివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ప్రతి ఎన్నికల్లో రుణమాఫీ చేస్తామంటూ బూటకపు హామీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని ప్రధాని మోదీ ఆరోపించారు. తెలంగాణలో కూడా రైతుల రుణ మాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు.అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా రైతుల రుణాలు మాఫీ కాలేదని అన్నారు. దీంతో రైతులు ఇప్పుడు రుణ మాఫీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని చెప్పారు. రైతులను కాంగ్రెస్ గౌరవించదని, వారి అవసరాలను పట్టించుకోదని అన్నారు. డ్రగ్స్ వ్యాపారంలో కాంగ్రెస్‌కు సంబంధాలున్నాయని, ఢిల్లీలో దొరికిన డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ నేత పాత్ర ఉందని ఆరోపించారు.







## న్యూజిలాండ్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

హైదరాబాద అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :

తెలంగాణ ప్రాంతంలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ సంబరాలను తిమారు న్యూజిలాండ్‌లోని దక్షిణ కాంటర్‌బరీ ప్రాంతంలో నివసిస్తున్న ప్రవాస భారతీయ మహిళలు ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఓడరేవు నగరం క్రైస్ట్ చర్చ్‌కు నైరుతి దిశలో 157 కిలో మీటర్ల దూరంలోని దక్షిణ ద్వీపం తూర్పు పసిఫిక్ తీరంలో డునెడిన్‌కు ఈశాన్య ప్రాంతంలో జరిగిన ఈ బతుకమ్మ వేడుకల్లో ముఖ్యంగా తెలుగు మహిళలతో జగిత్యాల జిల్లాలోని పలువురు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడి సంబరాలు నిర్వహించుకున్నట్లు గడికప్పుల శేఖర్, జమున, జలపెల్లి రంజిత్, ప్రవళిక వెల్లడించారు.

## ఆర్య సమాజ్ ప్రెసిడెంట్ గా రవీందర్



సికింద్రాబాద్ అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :

సికింద్రాబాద్ మేడి బావి ఆర్య సమాజ్ నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం జరిగాయి. నూతన అధ్యక్షుడిగా మరోసారి ఎంఆర్ రవీందర్ ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ లుగా డి జయరాజ్, కృష్ణరావు, జనరల్ సెక్రటరీగా టి శ్రీనివాస్, ట్రెజరర్ గా ఈ. యశ్వంత్, ప్రచార సెక్రటరీగా పృథ్వీరాజ్, ఆర్గనైజ్ సెక్రటరీగా హనుమంతరావు, కల్చరల్ సెక్రటరీ లుగా శ్రావణ్ కుమార్, సతీష్ కుమార్ ఎన్నికయ్యారు. ఇక ఈసీ మెంబర్లు గా అనసూయదేవి, బసంత్ రాణి, రాజ్ కిరణ్, గుణధర్, గోవింద్, రామలక్ష్మి లు ఎన్నికయ్యారు. మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన ఎమ్ ఆర్ రవీందర్ ను పలువురు అభినందించారు.

## జగిత్యాల వాసి చంద్ర హస్ కు నీట్ - తెలంగాణ లో 42 వ ర్యాంక్



జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :

నీస్థానాయిక మున్సిపల్ కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్ కుమారుడు, నీట్ పరీక్షలో ఆల్ ఇండియా 3400 ర్యాంక్, తెలంగాణ 42 ఉత్తమ ర్యాంకు సాధించి, గాంధీ మెడికల్ కాలేజీలో ఉచిత యంబిబిఎస్ సీటు సాధించి, జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవగా చంద్ర హస్ కు శుభా కాంక్షలు తెలిపి, జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అభినందించారు.

## మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్ అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :

మండల మాజీ ఎంపీపీ పాలెపు రాజేంద్ర ప్రసాద్ తండ్రి రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగి పాలెపు బుచ్చన్న అనారోగ్యంతో నిన్న రాత్రి మరణించగా పోలాస గ్రామం లో వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాజీ మంత్రి గోడీసెల రాజేశం గౌడ్, మాజీ జెడ్పీటిసి జితేందర్ రావులు తమ ప్రగాడా సంతాపం తెలిపారు. చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ దశరథ రెడ్డి,మండల,గ్రామ నాయకులు కూడా సంతాపం తెలిపారు.





## విశ్వంభర సాహిత్య సంస్థ రాష్ట్ర విజేతలు

జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు) :

విశ్వంభర సాహిత్య సంస్థ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర స్థాయి లో కవితా పోటీలు అంతర్జాలంలో నిర్వహించినట్లు విశ్వంభర సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రేణుకుంట్ల మురళి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లోని జనగామ,కరీంనగర్, సిద్దిపేట జిల్లాల నుండి మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు,తెనాలి నుండి కవులు తమ కవితలను రాసి పంపగా వాటి నుండి ఉత్తమ కవితలను ఎంపిక చేశారు. వాటిలో ప్రథమ విజేత గా పూర్ణ ప్రజ్ఞాచారి నగదు బహుమతి గా 516 రూపాయలు, ద్వితీయ విజేతలుగా మంతెన రాజేష్ బాబు 216 రూపాయలు,పడమటింటి స్వప్నకృష్ణ 216 రూపాయలు, తృతీయ విజేతలు గా మాన్యపు భుజేందర్ 116 రూపాయలు,వారణాసి అంజనీ శర్మ 116 రూపాయలు, దుర్గం భైతి 116,బొనాసి రేణుక 116 రూపాయలు నగదు బహుమతులు గెలుపొందిన వారికి అందజేయడం జరిగింది. ఈ పోటీ ఫలితాలను న్యాయనిర్ణేతలుగా డాక్టర్ కాసర్ల రంగారావు, డాక్టర్ పోరెడ్డి రంగన్న, పానుగంటి రామమూర్తి వ్యవహరించారని మురళి తెలియచేసారు.ఈ కవితా పోటీల కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించుటకు సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని విశ్వంభర సాహిత్య సంస్థ ప్రధాన కార్యదర్శి రేణుకుంట్ల రేఖ తెలిపారు. ఇలాంటి సాహిత్య కార్యక్రమాలు మున్ముందు మరిన్ని చేపడతామని నిర్వాహకులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జమ్మికుంట అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :

జమ్మికుంట పట్టణంలోని మయూరి ఫంక్షన్ హాల్ లో చాణిక్య డిగ్రీ కళాశాల 2006 2009 విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం అట్టాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. ఇంగ్లీష్ మాస్టర్ రాపర్తి రమేష్ ఇటీవల మృతి చెందగా వారి చిత్ర పటానికి పూల మాలవేసి నివాలర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గురువులు పాల్గొన్నారు.




రాష్ట్ర వ్యాప్తంగా భూమి కోసం...భూసమస్యల నుండి ప్రజలను విముక్తి చేయడం కోసం జనగామ సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయవాది సాదిక్ అలీ సారధ్యం కొనసాగుతున్న ప్రజాయాత్ర దృశ్యాలు.



## శ్రీ గర్భగౌరీ దేవి సన్నిధిలో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు

మహాదేవపూర్ అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో శ్రీ గర్భగౌరీదేవి శరన్నవరాత్రులు నాలుగోరోజు శ్రీబాల త్రిపురాసుందరీ దేవి అలంకరణ ప్రత్యేక పూజల్లో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఆలయ పురోహితులు మాడుగుల చంద్రశేఖర శర్మ డిఎస్పీ దంపతులను వేద మంత్రాలతో ఆశీర్వదించి సాంప్రదాయబద్ధంగా సన్మానించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఆలయ విశిష్టత ను డిఎస్పీ దంపతులకు వివరించారు సంతానం ఇచ్చే తల్లి గర్భగౌరీదేవి అని గర్భ గౌరీని పూజిస్తే సంతానం కలుగుతుందని ఈ దేవాలయం నిర్మాణం పూర్తి చేయాలని సంకల్పించి మూడు సంవత్సరాలుగా దుర్గాదేవి శరన్నవరాత్రులు నిర్వహిస్తూ వస్తున్నామని అందరి సహాయ సహకారాలతో ఈ ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామన్న విశ్వాసం కలుగుతుందని గర్భగౌరీ ఆలయ చైర్మన్ మాడుగుల చెంద్రశేఖర శర్మ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మోతం వెంకటేశ్వర్లు మెరుగు నరసింహస్వామి మెరుగు లక్ష్మణ్ కారెంగుల బాపురావు తదితరులు పాల్గొన్నారు.

## మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినికి అథ్లెటిక్ రాష్ట్ర స్థాయి ఎంపిక



మహాదేవపూర్ అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని పెద్ది అంజలి అండర్ 16 షార్ట్ పుట్ విభాగంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక అయ్యారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు గుర్సింగ పూర్ణిమ మాట్లాడుతూ, ఈ నెల తెలంగాణ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలను ఏడవ తేదీ ఎనిమిదవ తారీకులలో హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో జరిగే పోటిల్లో పాల్గొననున్నదని ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి దడిగల శంకరయ్య. మాట్లాడుతూ... మారుమూల ప్రాంతమైన ఈ మహదేవపూర్ నుండి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని అలాగే రాష్ట్రస్థాయిలో మంచి ప్రదర్శన చూపించి జాతీయ స్థాయిలో కూడా తను రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో చిన్న రాజయ్య సమ్మయ్య శంకర్ మధు, వసుధ ప్రియా, సుధారాణి, సారంగం పాణి మండల బాధ్యులు ఎల్కటి శరత్ పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## యుకెలో బతుకమ్మ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

హైదరాబాద అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :




లండన్ పర్యాటనలో ఉన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, యునైటెడ్ కింగ్ డమ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అన్నారు. వేరే దేశంలో ఉన్నప్పటికీ మహిళలందరూ ఒకే చోట కలిసి బతుకమ్మ వేడుకలు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.


## అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు

జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :

జయ దుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. సప్తశతి పారాయణము మంత్ర పుష్పం నవగ్రహ కళాశాలకు మతాలచే కుంకుమ పూజ నిర్వహించబడినది. అధిక సంఖ్యలో భక్తులు భవాని దిక్షపరులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదనంతరం అమ్మవారి ప్రసాదంగా అన్నదానము పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై కిరణ్ కుమార్, జయ దుర్గ సేవ సమితి సభ్యులు భవాని దీక్షపరులు తదితరులు పాల్గొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 6 (ప్రజా మంటలు ) :



మోర్తాడ్ గ్రామానికి చెందిన కందేష్ ప్రవీణ్ కుమార్ తండ్రి కృష్ణ వయసు 40 సంవత్సరాలు కులం పట్కర్ గ్రామము మోర్తాడ్ అని అతడు జీవితంపై విరక్తి చెంది ఇబ్రహీంపట్నం మండలం సత్తక్క పల్లి గ్రామ శివారులో గల వరద కాలువను అనుకొని చెట్టుకు ఉరివేసుకొని చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న ఇబ్రహీంపట్నం ఎస్సై ఏ అనిల్ కుమార్ ఘటన స్థలాన్ని పరిశీలించి శవాన్ని మెట్పల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు శవ పరీక్ష నిమిత్తం తరలించి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీ అష్ట లక్ష్మి సహిత లక్ష్మి నారాయణ దేవాలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాలు



జిల్లా కేంద్రం బై పాస్ రోడ్డు సమీపం లోని శ్రీ అష్ట లక్ష్మి సహిత లక్ష్మి నారాయణ దేవాలయము లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ఘనంగా జరుగుతున్నాయి.ఈ రోజు 4 వ రోజు ఉత్సవ మూర్తులకు ఫల, పంచామృత అభిషేకం, అలంకరణ, సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, మాహా హారతి తదనంతరం సా మూహిక కుంకుమ పూజలు జరిగాయి.ఈ నాటి కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, డా గరిపెల్లి శంకర్, డా వందన, చిరంజీవి శ్రీ వన్స్, చిరంజీవి శ్రీ నీకెత్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, మాతలు. భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారని సామాజిక కార్య కర్త తవుటు రామచంద్రం తెలిపారు.

## జనగామ గుండ్ల గడ్డ కృష్ణబావి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

జనగామ అక్టోబర్ 06 (ప్రజామంటలు) :



జనగామ గుండ్లగడ్డ కృష్ణ బావి వద్ద గత 9 సంవత్సరాలుగా అమ్మవారి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు. 4వ రోజు శ్రీలలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో దర్శనం యిస్తున్నారు .అక్కడి ప్రజలకు అనుకున్న కోరికలు నెరవేర్చే తల్లిగా ప్రగాఢ నమ్మకం. అక్కడి భక్తులు అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రులు జరుపుకుంటున్నారు.అమ్మవారి అన్న ప్రసాద దాత కే లక్ష్మీ బాయి,వారి కుమారుడు శేషు విరాట్ జీ లలితా దేవి వారి చిన్నారి చిరంజీవి చిదాన్వి. నిర్వహణ శ్రీ గణేష్ దుర్గ భవాని యూత్. పురోహిత్ కృష్ణచార్యులు వారి కరకమలములచే, గట్టు దామోదర్, కొండ వీరేశం, బండవరం రాజేష్, శేషు విరాట్ జీ, దుబాయ్ శ్రీనివాస్, గుదినీయ త్రీయంబకేష్, చెల్లోజు నవీన్ కుమార్, ఆకుల నరేష్, గోగికార్ శివాజీ, బొల్లం ఎనగ%శీ%దల సుధాకర్, కార్తీక్, ఎర్రగుంట్ల రమేష్, కొత్తపల్లి సత్తయ్య, బొడ్ల సాయి దత్త, మామిడిపల్లి శంకరు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన కొండగట్టు గిరి ప్రదక్షిణ

కొడిమ్యాల అక్టోబర్ 06 ( ప్రజా మంటలు ) :

జగిత్యాల జిల్లా మల్యాల మండల%శీ% లోని ప్రముఖ పుణ్య క్షేత్రము కొండగట్టు గిరి ప్రదక్షిణ చిలుకూరి బాలాజీ దేవాలయం పూజారి సురేష్ ఆత్మారాం మహారాజ్ ఆద్వర్యం లో ఘనంగా జరిగింది. మొదటి సారి ప్రతి పౌర్ణమి తో పాటు అదనంగా ఉద్యోగస్తులు ,వ్యాపారస్తులు, విద్యార్థులు, తదితరుల కోసం ఆదివారం గిరి ప్రదక్షిణ ప్రారంభం జరిగింది. ప్రతీ నెల మొదటి ఆదివారం ఈ కొండగట్టు గిరి ప్రదక్షిణ ఉంటుందని తెలిపారు. ప్రతి పౌర్ణమికి యదావిధిగా కొనసాగుతుంది. కొలిచిన కొలమానం ప్రకారం ఆరు కిలోమీటర్లు దూరం వచ్చింది. ఉదయం 8 గంటలకు ప్రారంభ ము అయిన గిరి ప్రదక్షిణ 10.30 నిమిషాలకు ముగిసిందని శ్రీ సురేష్ అత్మా రాం మహారాజ్ అన్నారు. ఈ కార్యక్రమం లో కొడిమ్యాల మండల%శీ% నుండి వచ్చిన భక్తులు కడారి మల్లేశం, వడ్లకొండ నర్సయ్య, ఏనుగు ఆదిరెడ్డి, ఎగుర్ల పోశయ్య, మానుపాటి అనిల్, చింతపంటి ఐలయ్య, వొల్లాల లింగాగౌడ్, కాసాని లచ్చయ్య, వివిధ జిల్లాల, మండలాల నుండి వచ్చిన భక్తులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

జమ్మికుంట అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :
క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంచడంలో ఉపయోగపడతాయని పిఎంకె ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవికుమార్ గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో కీ.శే. పల్లె కనకమ్మ మొగులయ్య గౌడ్ స్మారకార్థం క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. పిఎంకె ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ టోర్నీని పల్లె రవికుమార్ గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు మట్టిలోని మాణిక్యాల అని, దేశంలో అత్యధిక ప్రాధాన్యత గల క్రీడలలో ఉన్న క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారేనని పేర్కొన్నారు. గెలుపు ఓటమి లతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తితో క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు. క్రీడలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా



పిఎంకె ఫౌండేషన్ అధినేత పల్లె ప్రభాకర్ గౌడ్ 12000 రూపాయలను, ద్వితీయ బహుమతి 8000 రూపాయలను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కడవేరుగు సంపత్ గిరవేన రాజయ్య యాదవ్ గిరవేన గణేష్ తాటిగంటి వీరస్వామి తాటిగంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా నిలుస్తా

- ప్రశ్నించే గొంతుకతో పాటు పరిష్కారం చూపే మార్గదర్శకుడిలా పనిచేస్తా...! - ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి

జమ్మికుంట అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :
కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని లోటస్పాండ్ పాఠశాలలో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి పక్షాన గుజ్జ తిరుపతిరావు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 2021 లోపు డిగ్రీ పూర్తయిన పట్టభద్రులు అందరూ ముందుగా ఓటర్ నమోదు చేసుకోవాలని, అలాగే గత 30 సంవత్సరాలుగా విద్యారంగంలో కృషి చేస్తున్న నాకు మీరంతా సపోర్ట్ చేయాలని, నన్ను గెలిపించినట్లయితే నిరుద్యోగుల పక్షాన తెలంగాణలో ప్రతి జిల్లాలో ఉచిత కోచింగ్ సెంటర్లు ఆల్ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తానని, ప్రశ్నించే గొంతుకతో పాటు నిరుద్యోగుల పక్షాన పరిష్కారం చూపే మార్గదర్శకుడిని అవుతానని, రాజకీయాలు వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో సేవా దృక్పథంతో ముఖ్యంగా విద్యావంతుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగుల సమస్యల పరిష్కారం



కోసం మండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తానని, నాలుగు ఉమ్మడి జిల్లాల పట్టభద్రులందరూ నా యొక్క అభ్యర్థిత్వాన్ని సపోర్ట్ చేసి నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు విద్యాసంస్థల అధినేతలు డా.పుల్లూరి సంపత్ రావు,మహమ్మద్ అంకూస్, మహమ్మద్ రహమాన్, కొండ విజయ్,జమ్మికుంట పరిసర ప్రాంత పట్టభద్రులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ లను వినియోగించుకోండి..

- జిమ్ లతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం

- కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి



సికింద్రాబాద్, అక్టోబర్ 06 ( ప్రజామంటలు) :
శారీరకంగా దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందించాలనే ఉద్దేశ్యంతో సిటీలో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం బన్సీలాల్పేట డివిజన్ సత్య నెక్లెస్ ఫ్రైడ్ గేటేడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...సిటీలో ఇప్పటివరకు 40కి పైగా ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మారుతున్న జీవన విధానంలో అనేక మానసిక ఒత్తిడిలతో పలు మానసిక, శారీరక రుగ్మతలకు గురవుతున్నారన్నారు. ఈ నేపద్యంలో శారీరక శ్రమను కలిగించే ఓపెన్ జిమ్ లను వరసగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే మన జీవన విధానంలో యోగాను ఒక భాగంగా అలవాటు చేసుకొని, నిత్యం యోగాను చేయాలని విజ్ఞప్తి చేశారు. 1400కి పైగా బీజేపీ పార్టీ సభ్యత్వాలను నమోదు చేయించిన నర్సమ్మ ను మంత్రి కిషన్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంటరీ బీజేపీ ఇంచార్జీ తడిసిన రాజశేఖర్ రెడ్డి, సత్య గేటేడ్ కమ్యూనిటీ ప్రెసిడెంట్ షెమిర్ షా, ప్రతినిధులు యాదగిరి, పి.వెంకట్, బీజేపీ నాయకులు శివరామకృష్ణ, వై.శ్రీనివాస్, శీలం శివ, కేఎం కృష్ణ, అండాలు, పీఎల్ శ్రీనివాస్, సురేశ్ లు పాల్గొన్నారు.

# కోలుకున్న జైనూరు బాధిత ఆదివాసీ మహిళ

- గాంధీ నుంచి డిశ్చార్జ్ చేసిన వైద్యులు
- బాధితురాలికి నూతన వస్త్రాలు, నగదు సాయాన్ని అందించిన మంత్రి సీతక్క
- మంత్రికి థ్యాంక్స్ చెబుతూ కంటతడిపెట్టిన బాధితురాలు
- డిశ్చార్జ్ సందర్భంగా భావోద్వేగ సన్నివేశం

సికింద్రాబాద్, అక్టోబర్ 06 ( ప్రజామంటలు) :
ఆటోరిక్షా డ్రైవర్ విచక్షణ రహితంగా జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడి గాంధీ ఆసుపత్రిలో గత నెల రోజుల నుంచి ట్రీట్మెంట్ తీసుకుంటున్న ఆసిఫాబాద్ కొమ్రం భీం జిల్లా జైనూరు కు చెందిన ఆదివాసీ మహిళ కోలుకొని ఆదివారం గాంధీ నుంచి డిశ్చార్జ్ అయ్యారు. వివరాలు ఇవి..గత నెల క్రితం జైనూరు లో దుండగుడు జరిపిన దాడిలో లీలాబాయి అనే ఆదివాసీ మహిళ తీవ్రంగా గాయపడగా, ముందు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి , అటు తర్వాత గాంధీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆమె ముఖంపై తీవ్ర గాయాలు కావడంతో ముఖమంతా రక్తసిక్తంగా మారి , ముఖ భాగం ఎముకలు విరిగి, బాగా దెబ్బతింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పలు మార్లు గాంధీ ఆసుపత్రికి వచ్చి, బాధితురాలిని పరామర్శించి, ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందచేసి, భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం ఇవ్వాలని గాంధీ డాక్టర్లను ఆదేశించారు. ఎప్పటికప్పుడు గాంధీ వైద్యాధికారులకు ఫోన్ చేస్తూ మంత్రి బాధితురాలి వైద్యం గురించి అడిగి తెలుసుకునేవారు. బాధితురాలి ముఖం ఛిద్రం కావడంతో గాంధీ వైద్యులు స్పెషల్ కేర్ తీసుకొని, ఆమె ముఖ భాగం ప్లాస్టిక్ సర్జరీ తో పాటు పలు సర్జరీలను విజయవంతంగా చేశారు. నెల రోజుల మెరుగైన వైద్యం తర్వాత కోలుకున్న బాధితురాలిని ఆదివారం డిశ్చార్జీ చేస్తున్నారని తెలుసుకున్న మంత్రి సీతక్క మరోసారి గాంధీ ఆసుపత్రికి వచ్చి, బాధితురాలికి నూతన వస్త్రాలతో



పాటు వ్యక్తిగతంగా కొంత నగదును అందచేశారు. డాక్టర్లు ఆమెకు అవసరమైన అన్ని మందులను ఇచ్చారు. మంత్రి సీతక్క దగ్గరుండి ఆమెను తోడ్కొని వార్డు నుంచి మెయిన్ బిల్డింగ్ పోర్టికో వరకు స్వయంగా తీసుకువచ్చి, కారులో కూర్చుండబెట్టి ఆమెను జైనూరుకు పంపించారు. ఈసందర్భంగా బాధితురాలు ఎమోషనల్ అయి, కంటతడి పెట్టారు. తనను కంటికి రెప్పలా చూసుకున్న మంత్రి సీతక్క కు చేతులతో నమస్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి ఇబ్బంది కలిగిన తాను ఉన్నానని మరిచిపోకూడదని, తనను సంప్రదించాలని...అంటూ మంత్రి బాధితురాలికి ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా బాధితురాలి కుటుంబసభ్యులు భావోద్వేగం చెందారు. ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ, గాంధీ ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ సరిత, హెల్త్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

# ఆకట్టుకున్న శాకాంబరి అలంకరణలు

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**

ధర్మపురి అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :
ధర్మపురి క్షేత్రస్థ శ్రీరామలిం గేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలలో భాగంగా కూష్మాండ రూపిణియైన శ్రీశారదామాతకు ఆది వారం చేసిన శాకాంబరి అలంకరణలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

**శాకాంబరి ప్రత్యేకతలు**

పూర్వకాలంలో భూలోకంలో అనావృష్టి సంభవించి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైన నేపథ్యంలో, మునీశ్వరులంతా జగన్మాతను స్తుతించి, ఆకలి దప్పులతో అలరారు తున్న ప్రజలను కాపాడాలని ప్రార్థించారు. అప్పుడు ఆది దేవత కరుణించి 'శతాక్షీదేవి'గా ప్రజలచే కొలువ బడుదునని, తన దేహం నుండి అనేక విధములైన శాకములు ఉద్భవించి, సకాల వర్షాలు కురిసి, పాడి పంటలు సమృద్ధిగా కలిగి, భూతలం సస్యశ్యామలమై సుభిక్షంగా మారి భూలోకంలో ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లగల రని అభయ మిచ్చినట్లు పురాణ కథనాలు. అప్పటి నుండి శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని శాకాంబరీ మాతగా అలంకరించి పూజించడం ఆచారంగా వస్తున్నది. శ్రీశాకాంబరీతి పాఖ్యానంలో తదాయ స్యాంమేహం భువి అని చండీపాఠంలో వర్ణించిన రీతిలో బెండ, ఆలు, టమాటా, దొండ ఆదిగా కూరగాయలతో మాతను ఆదివారం మాలాలంకృత గావించారు. దేవస్థానం ఏ సీ ఈ ఓ శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో, సూపరింటెండెంట్ కిరణ్, సీ. అ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ నేతృత్వంలో, పాలెపు సందీప్ శర్మ, నంబి అరుణ్, అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ, సాయి తదితరులు చతుష్షష్ఠి పూజలు, కన్యకా సువాసిని పూజాది ప్రత్యేక అర్చనలు చేశారు. ఈ కార్యక్రమంలో



సంప్రదాయాచరణాసక్తులైన భక్తులు పాల్గొన్నారు. అలాగే శ్రీనర్మదేశ్వర మందిరంలో ప్రతిష్ఠిత దుర్గామాతకు వేద విదులైన పాలెపు చంద్రమౌళి శర్మలచే చండీ పారాయణం, చతుషష్టి పూజలు నిర్వహించగా, అశేష భక్తజనం పాల్గొ న్నారు. టిటిడి కల్యాణ మంటపంలో వంశీకృష్ణ, తిమ్మాపూర్ గ్రామంలోనూ శ్రీసీతారామాలయంలో శరన్నవరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గ గాయత్రి శివాలయంలో సీతారామశర్మ, వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఒజ్జల ప్రసాద్ ఆధ్వర్యంలో చతుష్షష్టి పూజలు గావించారు.



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో శ్రీ నవశక్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరైన శాసనసభ్యులు సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ లైబ్రరీ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ నక్కల రవీందర్ రెడ్డి, బాలముకుందం ,బోనగిరి నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ బోలక్ పూర్ లో బిజెపి సభ్యత్వ నమోదు



సికింద్రాబాద్, అక్టోబర్ 06 ( ప్రజా మంటలు) :
బన్సీలాల్ పేట డివిజన్ లోని న్యూ బోలక్ పూర్ హనుమాన్ దేవాలయం వద్ద ఈరోజు బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బిజెపి యువమోర్చా నాయకులు పురూరవ రెడ్డి మాట్లాడుతూ... ప్రపంచంలోనే పార్టీ సభ్యత్వం నమోదులో బిజెపి అగ్రస్థానంలో ఉందన్నారు. స్థానికులకు బిజెపి పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. బిజెపి సీనియర్ నాయకులు గుంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మధుర నగర్ లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



సికింద్రాబాద్ అక్టోబర్ 06 ( ప్రజా పంటలు) :
బౌద్ధ నగర్ మధుర నగర్ లోని బంగారు మైసమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా చిలకలగూడ డివిజన్ ఏసిపి జైపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు సైదులు, కరుణాకర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజ చేశారు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్, ప్రెసిడెంట్ బాల్ రెడ్డి, ఎస్ ఆర్ హాస్పిటల్ రాజు, కాలనీ మెంబర్లు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికులకు రక్షణ కిట్ల పంపిణీ




జగిత్యాల అక్టోబర్ 06 ( ప్రజా పంటలు) :
రూరల్ మండలం అంతర్గం గ్రామంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ కల్లుగీత కార్మికులకు మంజూరైన 10 లక్షల విలువగల 100 కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లను శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ లైబ్రరీ ఛైర్మెన్, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు డా.చంద్ర శేఖర్ గౌడ్,జిల్లా సంక్షేమ శాఖ అధికారి సాయిబాబా,ఎక్సైజ్ సి ఐ,అధికారులు,గౌడ సంఘం నాయకులు బాలు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గీతా కార్మికులు,గ్రామ, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ సామాజిక బాధ్యత

## వ్నప్రాణి వారోత్సవాల సందర్భంగా



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

వాస్తవానికి మనిషి కంటే ముందే జంతువులు భూమి మీద జీవించాయని సైన్స్ చెబుతోంది. అయితే భూమి ఆవిర్భవించిన తరవాత పుట్టిన చాలా జంతు జాతులు ఇప్పుడు లేవు. ఈ ఆధునిక యుగంలోనూ మనకు తెలిసిన ఎన్నో జంతు జాతులు కనుమరుగై పోతున్నాయి. ఇలా జంతువుల జాతులు అంతరించి పోకుండా, వాటిని పరిరక్షించడమే వన్య ప్రాణుల వారోత్సవాల ముఖ్యోద్దేశం. ఏటా అక్టోబర్ మొదటి వారంలో దినోత్సవాన్ని అంతర్జాతీయంగా నిర్వహిస్తున్నారు. మానవ మనుగడకు అనివార్యమైన జంతు సంపదను పరిరక్షించడం, వృద్ధి చేయడం, జంతువుల హక్కులను కాపాడటం ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యం. ప్రపంచ వ్యాప్తంగా వన్యప్రాణుల మనుగడ ప్రశ్నార్థక మవుతున్న నేపథ్యంలో.. వాటి సంరక్షణ ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతీ ఏటా అన్ని దేశాలు దీన్ని వన్య ప్రాణుల దినోత్సవాన్ని జరుపు తున్నాయి.


వన్య ప్రాణుల సంరక్షణ కోసం మన ప్రభుత్వాలు ఏటా కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి.

అయితే స్మగ్లర్లు, వేటగాళ్లు.. వన్యప్రాణులు, అరణ్యాల పాలిట శాపంలా తయారయ్యారు. వీళ్ల దెబ్బకు కీకరారణ్యాలు సైతం మైదానాలుగా మారుతున్న పరిస్థితి. పరిశ్రమల స్థాపన పేరిట పెద్ద ఎత్తున అటవీ భూముల్లో పారిశ్రామిక కార్యకలాపాలు నిర్వహిస్తుండటం కూడా వన్యప్రాణుల మనుగడుకు ముప్పుగా మారింది. దీంతో గూడు చెదిరిన వన్యప్రాణుల జనారణ్యం లోకి వస్తున్న పరిస్థితి. దేశంలోని జంతు సంపదను పరిరక్షించడానికి మొట్టమొదటి సారిగా 1898లో ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వం మొదటి పక్షుల అభయారణ్యాన్ని తమిళనాడు లోని వేదాంతంగల్‌లో ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1935లో మొదటి వన్య ప్రాణి జాతీయ పార్కు 'హేలీ'ని ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేశారు. ఇదే పార్కును ఇప్పుడు జిమ్ కార్బెట్ పార్కు అని పిలుస్తున్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న మొత్తం జాతీయ పార్కుల సంఖ్య 102.

1976లో జరిగిన రాజ్యాంగ సవరణలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం వన్యప్రాణి సంరక్షణ పౌరుల ప్రాథమిక విధి. ఆదేశిక సూత్రాల్లో కూడా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు విధిగా వన్యప్రాణులను సంరక్షించాలని పేర్కొన్నారు. జాతీయ వన్యప్రాణి చట్టం 1972, వన్యప్రాణులను వేటాడటాన్ని పూర్తిగా నిషేధించింది.

ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణుల వేట నిషేధం. ఈ చట్టం అమలులోకి వచ్చాక.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో 23 టైగర్ ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ప్రస్తుతం దేశంలో 441వన్య ప్రాణి సంరక్షణ కేంద్రాలు ఉండగా.. వీటిల్లో 28 టైగర్ జోన్స్ ఉన్నాయి. అంతర్జాతీయంగా పులి చర్మానికి, గోళ్లకు, ఎముకలకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో.. వేటగాళ్ల చేతిలో చిరుతల బలైపోతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశవ్యాప్తంగా ఉన్న అడవుల్లో దాదాపు నలభై వేలకు పైగా ఉన్న పులులు ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కానీ 1972 నాటికే ఆ సంఖ్య మూడు వేలకు పడిపోయిందంటే.. అప్పటి ప్రభుత్వాలు ఎంతటి నిర్లక్ష్య వైఖరి అవలంబించాయో స్పష్టంగా అర్థమవుతోంది. సాధారణంగా పులుల జనాభాను లెక్కించేందుకు ఇంతకు ముందు పాదముద్రలను గుర్తించడం ఒక్కటే మార్గం. అవి సంచరించే ప్రాంతాల్లో రహస్య కెమెరాలను ఏర్పాటు చేసి.. వాటి పాదముద్రలను సేకరించేవారు. అయితే ఇది చాలా కష్టంతో కూడుకున్న పని. కచ్చితమైన లెక్కకు ఆస్కారం కూడా తక్కువే.

ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యూలార్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) పులుల మలం ద్వారా వాటిని లెక్కించే పద్ధతిని ఆవిష్కరించింది. 20వ శతాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు లక్ష పైచిలుకు పులులు ఉండేవి అని అంచనా. 2014 లెక్కల ప్రకారం ప్రపంచంలో 3891 పులులు ఉండగా వాటిలో 2226 మన దేశంలోనే ఉన్నాయి. భారత్‌లో 2011 లెక్కల ప్రకారం 1706, 2014 ప్రకారం 2226 ఉండగా 2018 పులుల గణన ప్రకారం మన దేశంలో 2967 పులులున్నాయి. ప్రపంచంలో ఉన్న మొత్తం పులుల్లో 70శాతం పైగా మనదేశం లోనే ఉన్నాయి. గడిచిన కొన్నేళ్లలో ఒక్క మధ్య ప్రదేశ్‌లోనే 19 పులులు మృత్యువాత పడ్డాయి. మహారాష్ట్రలో 9, ఉత్తరాఖండ్‌లో 9 మృత్యువాత పడ్డాయి. 2016లో దేశవ్యాప్తంగా74 పులులు మరణించినట్టు లెక్కలు చెబుతున్నాయి. 2006లో పులులను స్మగ్లర్ల




బారి నుండి కాపాడటానికి టైగర్ టాస్క్ ఫోర్స్‌లను ఏర్పాటు చేశారు.

భారత దేశంలో పశ్చిమ కనుమలు, నల్లమల కొండలు, శేషాచలం కొండలు, హిమాలయాలు, దేశ ఈశాన్యప్రాంతం విభిన్న జంతు జీవ జాలానికి నిలయంగా ఉన్నాయి. మానవుడికి, జంతువులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని ఈ దినోత్సవం తెలియ జేస్తుంది. ఈ రోజున జంతు సంక్షేమ ప్రచారాలతో పాటు జంతు పరిరక్షక శిబిరాలను ప్రారంభించడం, జంతు సంరక్షణకు నిధులు సేకరించడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. దేశంలో అడవులు అన్యాక్రాంత మవుతున్నాయి. ఒకప్పుడు విశాలంగా ఎక్కడ చూసినా పచ్చదనంతో బాసిల్లే అటవీ ప్రాంతాలు రాను రాను కనుమరుగై పోతున్నాయి. వన్యప్రాణి సంరక్షణ చట్టానికి తూట్లు పొడుస్తూ అటవీ ప్రాణుల వేట యధేచ్ఛగా జరుగుతుంది. వాస్తవానికి మనం జంతువుల ఆవాసాలను నాశనం చేస్తున్నాం.

విచక్షణా రహితంగా అడవులు నరుకుతూ వాటి తావులను, మంచినీటి వనరులను ధ్వంసం చేస్తున్నాం. అందుకే అడవి జంతువులు గ్రామాల్లోకీ, పట్టణాల్లోకి వస్తున్నాయి. ఆహారం కోసం మనుషులపై దాడులు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితిని మార్చడం కూడా ఈ వన్య ప్రాణుల దినోత్సవం లక్ష్యాల్లో ఒకటి. జంతువులకు సహజ సిద్ధమైన ఆవాసాలను కల్పించడం, జంతు జాతులను రక్షించడం, వాటి సంక్షేమాన్ని కాపాడటం ఇవే ప్రధానం.

## కోరుట్ల డిపో ఆర్టీసీ మహిళా ఉద్యోగుల బతుకమ్మ సంబరాలు

కోరుట్ల అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :



జగిత్యాల జిల్లా కోరుట్ల డిపో ఆర్టీసీ మహిళా ఉద్యోగులు బతుకమ్మ పండగ సంబరాల్లో భాగంగా కోరుట్ల బస్టాండ్ లో ఆదివారం రోజున ప్రయాణికులతో కలిసి బతుకమ్మ సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్టీసీ సిబ్బంది మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

**రాష్ట్ర విద్యా కమిషనర్ అకునూరి మురళి కి 70 పేజీల నివేదిక**



హైదరాబాద్ అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :
ప్రాథమిక పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులు విద్యా బోధన లో ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారాల కై రాష్ట్ర ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలని జగిత్యాల జిల్లా పక్షాన రాష్ట్ర విద్యా కమిషనర్ ఆకునూరి మురళిని జిల్లా ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆకునూరి మురళి కి జగిత్యాల జిల్లా, గొల్లపెల్లి మండలానికి చెందిన ఎస్ జి టి ఉపాధ్యాయులు మడప శ్రీనివాస్ తయారు చేసిన 70 పేజీల నివేదికను ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరి కిరణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజి భూమయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలెపు శివరామకృష్ణ, సందుపట్ల రమేష్ తో కలిసి మురళి కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కరు లేదా ఇద్దరు మాత్రమే ఉపాధ్యాయులు పని చేయడం వల్ల పేద పిల్లలకు గుణాత్మకమైన విద్య అందించడంలో ప్రాథమిక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

## ఇచ్చిన హామీని నిలుపుకున్నాం

మురికి కూపమైన మూసీని ప్రక్షాళన చేస్తాం
"నదుల పేర్లను ఎంతోమంది తమ పిల్లలకు పెట్టారు. చాలా మందికి గంగ, యమున, కావేరి పేర్లు ఉంటాయి. మూసీ పేరును ఏ తండ్రి అయినా తమ కుమార్తెకు పెట్టుకున్నారా? మూసీ అంటే మురికి కూపమనే పేరు స్థిరపడింది. ప్రజలు నిరాశ్రయులు అవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా? మల్లన్నసాగర్, కొండపోచమ్మ, గంధమల్లు రిజర్వాయర్ల నిర్మాణం వల్ల ఎవరి భూములూ పోలేదా? మల్లన్నసాగర్ పేరుతో రైతులను బలవంతంగా ఖాళీ చేయించారు. మూసీ నిర్వాసితులకు మంచి స్థలంలో ఆశ్రయం కల్పిస్తాం. మూసీ పరివాహక ప్రజలు దశాబ్దాలుగా మురికిలోనే ఉండాలా? నిర్వాసితులను ఎలా ఆదుకోవాలో సలహాలు ఇవ్వండి. భారాస పార్టీ నిధులు రూ.1500 కోట్లు దాటాయి. 2014కు ముందు భారాస ఖాతాలో ఉన్నదెంత.. ఇప్పుడెంత? పదేళ్లలో భారాస ఖాతాలోకి రూ.వందల కోట్లు ఎలా వచ్చాయి?" అని సీఎం ప్రశ్నించారు.మూసీ పరీవాహక ప్రజలు దశాబ్దాలుగా మురికిలోనే ఉండాలా? : పదేళ్ల నిర్మాణాలపై చర్చకు సిద్ధమా? అని సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్? నాయకులకు సవాల్ విసిరారు. డీపీఆర్? లేకుండానే రూ.లక్షన్నర కోట్లు పోసి కట్టిన కాళేశ్వరం వారి హయాంలోనే కూలిపోయిందని ఆక్షేపించారు. మలన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ నాణ్యతపైనా నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని స్పష్టం చేశారు. మూసీ అంటే మురికి కూపమనే పేరు స్థిరపడిందని, ప్రజలు నిరాశ్రయులు అవుతారని ప్రాజెక్టులు కట్టకుండా ఉంటారా? అని ఆయన ప్రశ్నించారు. మూసీ పరీవాహక ప్రజలు దశాబ్దాలుగా మురికిలోనే ఉండాలా అని ముఖ్యమంత్రి నిలదీశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా మూసీ ప్రక్షాళన చేసి తీరతామని పునరుద్ఘాటించిన ముఖ్యమంత్రి, పిల్లలకు నది పేరు పెట్టేలా అద్భుతంగా పునర్ నిర్మిస్తామని తెలిపారు.

### మతాల మధ్య మంటపెడుతున్నారు

ఆదాయం కంటే ఖర్చు రెట్టింపైంది" అని ఖర్గే 'ఎక్స్'లో పేర్కొన్నారు."గతేడాదితో పోలిస్తే.. ప్రస్తుతం నిత్యావసరాల ధరలు పెరిగాయి. ధరల పెరుగుదల భాజపా తీసుకున్న నిర్ణయం. అసంఘటిత రంగాన్ని నాశనం చేయడంతోనే ఈ పరిస్థితి దాపురించింది. యూపీఏ హయాంలో పెరిగిన భారత్ ఎగుమతుల లాభాలను మీ విధానాలతో విస్మరించడం వల్లే 10ఏళ్లలో మేకిన్ ఇండియా ఘోరంగా విఫలమైంది" అంటూ మండిపడ్డారు. మరోవైపు, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ భాజపా ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు.

## భారత్‌కు చేరుకున్న మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు

న్యూఢిల్లీ, (ప్రజామంటలు):
మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు నేడు దిల్లీ చేరుకున్నారు. సతీమణి షాజిదా మొహ్మద్‌తో కలిసి ఆదివారం దిల్లీ ఎయిర్‌పోర్టులో దిగారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు ఇతర సీనియర్ ఉన్నతాధికారులతో భేటీ కానున్నారు. మాల్దీవుల అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ద్వైపాక్షిక చర్చల కోసం ఆయన భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

## అంతర్జాతీయ ప్రమాణాలతో రెసిడెన్షియల్ స్కూల్స్


- ఒక్కో పాఠశాల నిర్మాణానికి రూ.25 కోట్లు
- విద్యాసంవత్సంలోపే భవనాలు నిర్మించాలని సీఎం నిర్ణయం
- గత పదేళ్లలో విద్యా వ్యవస్థ పూర్తి నిర్లక్ష్యం
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- బదిలీలు పూర్తిచేసి పూర్తి స్థాయిలో టీచర్లు అందుబాటులో ఉంచాం
- మంత్రి పొన్నం ప్రభాకర్
- ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు విద్యార్థులకు దసరా కానుక
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి




హైదరాబాద్, (ప్రజామంటలు):
రాష్ట్రంలో చాలా రెసిడెన్షియల్ స్కూళ్లకు సొంత భవనాలు లేవని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. అందుకు శాసనసభ నియోజకవర్గానికో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కట్టాలని నిర్ణయించామని వెల్లడించారు. దేశానికే ఆదర్శంగా తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉంటాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ లోని సచివాలయంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ, 'ఇప్పటికే 20 నుంచి 22 స్కూళ్ల కోసం స్థలం సేకరించాము. దసరాలోపు రెసిడెన్షియల్ స్కూళ్లకు శంకుస్థాపన చేస్తాం. గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో వసతులు సరిగా లేవు. రాష్ట్రంలో 1023 రెసిడెన్షియల్ స్కూళ్లు ఉన్నాయి. ప్రస్తుతం 650 రెసిడెన్షియల్ స్కూళ్లకు సొంత భవనాలు లేవు.' అని వివరించారు. అందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ఈ ఏడాది రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కేవలం విద్యకే కాకుండా క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ఈ నెల 11న శంకుస్థాన చేస్తామని ప్రకటించారు. ఏడు నెలల్లో స్కూళ్ల నిర్మాణాలను పూర్తి చేస్తామని చెప్పారు. ఇందులో ఒక్కో స్కూలు నిర్మాణానికి రూ.25 కోట్లు ఖర్చు అవుతుందని అన్నారు. కుల, మతాలకు అతీతంగా అందరం ఒకటే అనేలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు విప్లవాత్మక నిర్ణయం. అకడమిక్ ఇయర్ ప్రారంభంలోపే భవనాలు నిర్మించాలని సీఎం నిర్ణయించారు. బదిలీలు పూర్తి చేసి స్కూళ్లలో టీచర్లు అందుబాటులో ఉంచాం. గత పదేళ్ల విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైంది. గురుకులాల్లో 98 శాతం పాస్ పర్సెంటేజ్ ఉంది. అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు విద్యార్థులకు దసరా కానుక అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు అందరికీ శుభవార్త అని హర్షం వ్యక్తం చేశారు. మంచి చేస్తుంటే ప్రతిపక్షాలకు కనిపించట్లేదని మండిపడ్డారు.

## ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్తు హామీ నెరవేర్చండి

**- అలాగైతే భాజపాకే ప్రచారం చేస్తా - ప్రధాని మోదీకి కేజ్రీవాల్ సవాల్**



న్యూఢిల్లీ, (ప్రజామంటలు):
ప్రధాని నరేంద్ర మోదీకి ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సవాల్ విసిరారు. దిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేశంలోని 22 ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు ఉచిత విద్యుత్తు హామీని అమలు చేస్తే..తాను భాజపా తరఫున ప్రచారం చేస్తానన్నారు. తమ డిమాండ్‌ను నెరవేర్చేందుకు భాజపా సిద్ధమేనా అని మోదీకి సవాల్ విసిరారు. దిల్లీలో నిర్వహించిన 'జనతా కీ అదాలత్' పేరిట ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు అంతటా విఫలమయ్యాయని.. హరియాణా, జమ్మూకశ్మీర్‌లో ఆ పార్టీకి ఓటమి తప్పదని వ్యాఖ్యానించారు. హరియాణా, జమ్మూకశ్మీర్‌లలో భాజపా ప్రభుత్వాల పతనం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు అంటే.. ద్రోవ్యోల్బణం, అవినీతి, నిరుద్యోగమేనంటూ మండిపడ్డారు. భాజపా ప్రజావ్యతిరేకమన్న కేజ్రీవాల్.. బస్ మార్షల్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లను తొలగించడంతో పాటు దిల్లీలో హోమ్‌గార్డుల వేతనాలను నిలిపివేసిందన్నారు. దేశ రాజధానిలో ప్రజాస్వామ్యం లేదని.. అక్కడ ఎల్జీరాజ్యం నడుస్తోందని ఆరోపించారు.

## 'మా ఉద్యమాన్ని ఎవరూ ఆపలేరు

**- మా స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు'**
**- పెన్సిల్వేనియాలో ప్రచార సభలో ట్రంప్**
**- పాల్గొన్న ఎలాన్ మస్క్**

న్యూయార్క్ (ప్రజామంటలు):
అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు వచ్చే నెలలో జరగనున్నాయి. గత జులైలో పెన్సిల్వేనియా ప్రచార సభలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు జరిగిన విషయం తెలిసిందే.తాజాగా ఆయన ఆదే ప్రాంతంలో మరో ప్రచార సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ హాజరయ్యారు.కాల్పుల సమయంలో మృతి చెందిన వ్యక్తికి ట్రంప్ సంతాపం తెలిపారు. 'మా ఉద్యమాన్ని ఎవరూ ఆపలేరు. మా స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు' అని నిందితుడిని ఉద్దేశిస్తూ ట్రంప్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరూ ట్రంప్‌నకు మద్దతుగా టోపీలు ధరించారు. ఎలాన్ మస్క్ అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌నకు మద్దతు ఇస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్ ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొనడం ఇదే తొలిసారి.' అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ట్రంప్ తప్పక గెలవాలి. ఈ ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. ఆయన విజయం సాధించకపోతే డెమోక్రట్లు చట్ట విరుద్ధమైన చర్యలను అమలు చేస్తారు. ఫలితంగా స్వింగ్ స్టేట్స్ కనుమరుగవుతాయి. కాలిఫోర్నియాలోలాగానే అమెరికాలోనూ ఒకే పార్టీ రాజ్యమేలుతుంది' అని మస్క్ పేర్కొన్నారు.గత జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. తనపై కాల్పులు జరిగిన చోటే ప్రచార సభలో పాల్గొంటానని ఇటీవలే ట్రంప్ ఎక్స్ వేదికగా వెల్లడించిన విషయం తెలిసిందే. మీకు మద్దతుగా తానూ పాల్గొంటానని ఎలాన్ మస్క్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



# స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు రావు

**- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి గుండె విజయరామరావు**



వేలేరు అక్టోబర్ 06 (ప్రజా మంటలు) : వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి బిజెపి సీనియర్ నాయకులు గుండె విజయమ్మ రామారావు మాట్లాడుతూ, రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేస్తున్న ఇండ్ల బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షలు, మాజీ మంత్రి గుండె విజయరామరావు డిమాండ్ చేశారు. ఆదివారం వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ను సుందరీకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల ఇండ్లు కూల్చివేస్తుందని అన్నారు. ఇండ్లు కోల్పోతున్న బాధితులకు ఇండ్లు కేటాయించి, నష్టపరిహారం చెల్లించి తరువాత ఇండ్లను కూల్చివేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ను కొత్తగా సుందరీకరణ చేయాల్సిన అవసరం లేదని, గతంలోనే హైదరాబాద్ అన్నీ రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. ఎస్టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఇండ్లు నిర్మించేటప్పుడు అధికారులు ఏలా పర్మిషన్ ఇచ్చారని, అధికారులు ఏలా రిజిస్ట్రేషన్ చేశారని ప్రశ్నించారు. అప్పుడు రెవెన్యూ ఆదాయం కోసం అనుమతులు ఇచ్చిన అధికారులు ఇప్పుడు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా బాధితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కాట్రెవుల రాజు యాదవ్, నాయకులు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం







హైదరాబాద్ అక్టోబర్ 06 (ప్రజా మంటలు) : నెక్లెస్ రోడ్ లోని మీరా కేఫ్ లో గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా రవాణా శాఖ మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరయ్యారు.

ఈ కార్యక్రమానికి అతిధులుగా మాజీ మంత్రులు జి..రాజేశం గౌడ్" డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్, మాజీ శాసనసభ్యులు కె సత్యనారాయణ గౌడ్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ప్రిన్సిపల్ సెక్రటరీ ఫర్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మరియు గవర్నర్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్, బి.సి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్, గౌడ హాస్టల్ ప్రెసిడెంట్ ఎం జి చక్రవర్తి గౌడ్హాజరయ్యారు. గౌడ్స్ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ప్రెసిడెంట్గా డాక్టర్ బండి.సాయన్న గౌడ్, జనరల్ సెక్రటరీగా జీ.వి.శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు.

మాజీ మంత్రి "జి.రాజేశం గౌడ్" గారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హైదరాబాద్ కోకాపేట్ లో అలాట్ చేసిన భూమి మరియు సిటీ నడిబొడ్డులో ఉన్న నెక్లెస్ రోడ్ లో నీర కేఫ్ స్థాపించారని గుర్తు చేయడం జరిగింది మరియు కోకాపేట్ లో ఉన్న భూమిలో ఒక గౌడ హాస్టల్ మరియు ఒక కమ్యూనిటీ హాల్ కట్టాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఎన్.టీ.ఆర్ ప్రభుత్వం హయాంలో బీ.సీలకు ఎన్నో సంక్షేమా పథకాలు జరిగాయని మరియు బీసీలు రాజకీయపరంగా ఉన్నత స్థాయిలో ఉండాలని మరియు బీసీలు గొప్పగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.

## కనికరం లేని కొడుకులు..

**- తండ్రిని ఇంటిలో నుంచి గెంటివేత. .**

**- ఆశ్రయమిచ్చిన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్. .**

జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజా మంటలు) : జగిత్యాల పట్టణములో వృత్తి పనుల తో జీవిస్తున్న కుటుంబం కు చెందిన కొత్తపల్లి మల్లయ్య అనే (80), వృద్ధ తండ్రిని ఇద్దరు కన్న కొడుకులు శనివారం తమ స్వంత ఇంటిలో నుంచి గెంటి వేయడంతో జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించారు. తమ కోడళ్ల ప్రోద్బలంతో తమను ఇంటి లో నుంచి గెంటివేశారని రోదిస్తు ఆ తండ్రి చెప్పాడు.. వెంటనే ఆ వృద్ధ తండ్రికి తన ఇంట్లో ఆ రాత్రి ఆశ్రయమిచ్చి భోజన వసతి సౌకర్యాలు హరి ఆశోక్ కుమార్ కల్పించారు. ఆదివారం ఉదయమే ఆ కొడుకుల వద్దకు తమ సంఘ ప్రతినిధులతో వెళ్లిన జిల్లా సీనియర్ సిటీజేన్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ఆ కనికరంలేని కొడుకులకు,కోడళ్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. వయోవృద్దుల సంక్షేమ,రక్షణ చట్టం పై అవగాహన కల్పించారు.నిరాదరిస్తే 6 నెలల వరకు జైలు శిక్ష,జరిమానా కొడుకులు,కోడళ్లకూ ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో విధి స్తారని,ఇది వరకు విధించిన కేసుల వివరాలను వారికి వివరించారు. ఈ కౌన్సెలింగ్ తో వారు స్పందించి తిరిగి తమ తల్లి దండ్రులకు క్షమాపణలు చెప్పి తమ ఇంటిలోకి ఆహ్వానించారు. మళ్లీ వారి పోషణ,బాగోగులు ఇద్దరం చేసుకుంటామని సమ్మతి పత్రం రాసిచ్చారు.ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,ఎం.డి. యాకూబ్,బొబ్బటి కరుణ, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వాలి

## ఇంటి స్థలాల మంజూరులో దళిత గిరిజన జర్నలిస్టులకు

కోరుట్ల అక్టోబర్ 06 (ప్రజా మంటలు) :కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచినప్పటికీ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడం లేదని, వెంటనే జర్నలిస్టులకు ఇల్లు, ఇంటి స్థలాలు మంజూరుకు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు బలిజ సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులు బలిజ సంతోష్ కుమార్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ జర్నలిస్టులకు ఇల్లు గానీ ఇంటి స్థలాలు కానీ ఇవ్వలేదని జర్నలిస్టులను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిందని, అయినప్పటికీ జర్నలిస్టులకు ఇల్లు గానీ ఇంటి స్థలాలు కానీ మంజూరు చేసేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇల్లు ఇంటి స్థలాలు మంజూరు చేసేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇండ్లు ఇంటి స్థలాలు మంజూరు చేయడంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఆయా పత్రికలు టీవీ ఛానల్ లో పనిచేసే దళిత గిరిజన జర్నలిస్టులందరికీ మొదటి ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

### నిరాశ్రయులు, అనాథలకు ప్రధమ చికిత్స- ఔషధాలు పంపిణి



సికింద్రాబాద్ ఆకతోబార్ 06 (ప్రజా మంటలు) : హైదరాబాద్ నగరంలో ఫుట్పాత్ల మీద జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచారజాతులవారిలో వివిధ రుగ్మతులతో ఇబ్బంది పడుతున్న వారికీ ఔషధాలు అందించి, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేసాము. ప్రమాదాల బారిన పడివారికి ప్రాథమిక చికిత్సను చేసి అవసరం అయినా ఔషధాలను స్కై ఫౌండేషన్ వారు అందించారు. ప్రభుత్వం మానవతా దృక్పధంతో స్పందించి ప్రత్యేకే చొరవ తీసుకోని మొబైల్ వైద్య శాలను ఏర్పాటు చేసి అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతులవారికి ఆరోగ్య సేవలను అందించాలని ప్రభుత్వానికి స్కై ఫౌండేషన్ వ్యవస్థాపకులుడా. వై. సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సభ్యులు పి. సాయితేజ మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.




# ఇందుర్తిలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

**28ఎండ్లకు ఒకే వేదికపై కలుసుకున్న వంద మంది పూర్వ విద్యార్థులు..**



చిగురుమామిడి అక్టోబర్ 06 (ప్రజా మంటలు) : ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయి.తను చదువుకునే రోజులు,చేసే అల్లరి,స్నేహితుల కోసం చేసే ఫైటింగ్ లు వారితో కలిసి ఆడిన ఆటలు,చిన్న చిన్న గ్యాంగ్లు అవన్నీ ఓ మధురమైన క్షణాలు. మళ్లీ అవన్నీ గుర్తు చేసుకుంటూ 28ఏళ్ల తర్వాత కలుసుకుని ఆనందంగా గడిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1996-97వ 10వ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు.

చిన్ననాటి స్నేహితులతో కలిసి చదువుకున్న అదే ప్రభుత్వ పాఠశాలలో సోషల్ మీడియాను వేదికగా చేసుకొని దాదాపు 100మంది పూర్వ విద్యార్థులు పాఠశాలలో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా సంతోషంగా ఆడుతు పాడుతు గడిపారు.చిన్ననాడు చేసిన అల్లరి పనులు,గడచిన రోజులను, ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగాలు,కుటుంబ పరిస్థితులు,జీవనోపాధి గురించి ఒకరినొకరు పలకరించుకున్నారు.కుటుంబ సమస్యలు, ఉద్యోగాలు,బిజీబిజీ జీవితంలోను అందరూ ఒకే చోట కలవడంతో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి గురువుల ఆశీర్వాదం తీసుకున్నారు.అంద రూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాకుండా ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం చేద్దాం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో గురువులు చీకోటి రమణయ్య, రవీందర్,తిరుపతి,పూర్వ విద్యార్థులు బరిగెల సంపత్, అప్పల సమ్మయ్య,అబ్బాస్, మార్క పరశురాములు,కూన పరిశరాములు,పల్లె శ్రీనివాస్, జనగాటి శ్రీనివాస్,తాటిపల్లి సంపత్,పొన్నం తిరుపతి,గుమ్మడి స్వామి,పున్నం రవీందర్,వంశీ, బందుల తిరుపతి,బరిగేల మోహన్,కనకం రవీందర్, శ్రీనివాసచారి,రాములు,చంద్రారెడ్డి,చానకొండ రవీందర్,నజీముద్దీన్, వెంకటేశ్వర్లు,కవిత రెడ్డి,సరిత, మధుసూదన్ రెడ్డి,బ్రహ్మచారి, సంతోష్ రెడ్డి,పల్లె శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్,సరిత మంజుల,నర్ర సుజాత విజయనిర్మల,ఇందిర,శారద, వనిత,రమ,శ్రీలత,ముంతాజ్ ఫైజిమ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పడిగెల రవీందర్



జగిత్యాల రూరల్ అక్టోబర్ 06 (ప్రజా మంటలు) తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జగిత్యాల జిల్లా అర్పపల్లి గ్రామానికి చెందిన పడిగెల రవింధర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ రావు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్వరాష్ట్ర సాధన కోసం రవింధర్ రెడ్డి తెరాస నాయకునిగా అనేక నిర్మాణాత్మక, ఆందోళాత్మక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు షరతులు లేకుండా కేసులు ఉన్నా ప్రతి ఉద్యమకారులకు 250 చ.గ నివాస స్థలం, గుర్తింపు కార్డు, హెల్త్ కార్డు, బస్ పాస్ సౌకర్యంతో పాటు నెలకు 25 వేలు గౌరవ భృతి ఇవ్వాలనే డిమాండ్లను నెరవేర్చుకునే వరకు ఉద్యమ కారులందరిని ఐక్యం చేసి ఫోరం అధ్యక్షు లు సీమ శ్రీనివాస్ రావు నాయ కత్వంలో పోరాడి మా న్యాయ బద్దమైన హక్కులు సాధించే వరకు విశ్రమించే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా పడిగెల రవింధర్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకం పట్ల తోటి సీనియర్ ఉద్యమ నాయకులు చింతల గంగాధర్, తన్నీరు సత్యం రావు, నాచు పెల్లి రెడ్డి, సింగరావు, పడాల శ్రీనివాస్, నక్క గంగాధర్ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.



జగిత్యాల పట్టణంలోని పురాణిపేటలో గల రాజ్పుత్ (బొందిలి) యువజన సంఘం మరియు శ్రీ దుర్గా సేవా సమితి (స్వర్ణకార సంఘం) శరన్నవరాత్రుల భాగంగా అమ్మవార్లను దర్శించుకొని, మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాజుల రాజేందర్ మరియు రాజ్పుత్ యువజన సంఘ సభ్యులు మరియు శ్రీ దుర్గా సేవ సమితి (స్వర్ణకార సంఘం) సభ్యులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలి

**-టీ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్**

జగిత్యాల అక్టోబర్ 06 (ప్రజా మంటలు) : ఏడు నెలలు కావస్తున్నా రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఉద్యోగ విరమణ పొందిన వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో అసోసియేషన్ కార్యాలయంలో పలువురు ఉద్యోగ విరమణ పొందిన వారు తమ కష్టాలను హరి ఆశోక్ కుమార్ కు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్వరమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని టీ ఉద్యోగుల జేఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్,టీ పెన్షనర్స్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిల దృష్టికి తీసుకెళ్లామన్నారు.

అలాగే ఉద్యోగులకు ,పెన్షనర్స్ కు బకాయి ఉన్న 4 డి.ఏ.లు,పీ ఆర్ సి.ఫిట్మెంట్,నగదు రహిత వైద్యసేవలు,కమ్యూటేషన్ రిస్టోరేషన్ రికవరీ పీరియడ్ 15 ఏళ్ళు కాకుండా 12 ఏళ్ళకే తగ్గింపు,20 ఏళ్లకే ఫుల్ పెన్షన్,పెన్షనర్స్ కు ప్రత్యేక డైరెక్టరేట్,తదితర సమస్యలను వారికి వివరించామన్నారు.దసరా కానుక గా ఉద్యోగులకు,పెన్షనర్స్ కు రావాల్సిన బకాయిలు చెల్లింపునకు ఉత్తర్వులు జారీ చేయాలని కోరామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విష్వనాథం,ఉపాధ్యక్షులు వెల్మలప్రకాశ్ రావు,ఎం.డి.యాకూబ్,దిండిగాల విఠల్,సత్యనారాయణ,దేవేందర్ రావు,నారాయణ,వజీర్,మధుసూదన్ రావ్, కరుణ,విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.




DIGITALLY PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AT 6-3-144, bRAHMAN WADA, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com